

తూపాకీని గురి పెట్టిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పంటలను రక్షించుకుందాం

అడవి పందులను తరిమేద్దాం.. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): అడవి పందుల బారి నుంచి పంటలను రక్షించుకుందామని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగిలోని క్యాంపు కార్యాలయంలో 'పొలాల చుట్టూ విద్యుత్ తీగలు వద్దు.. పందుల చట్టపరమైన నివారణ' అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ తీగల వల్ల రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఇటీవల నియోజకవర్గ పరిధిలో ఆరుగురు రైతులు విద్యుదాఘాతంతో మృతి చెందారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు తమ పంటపొలాల వివరాలు, పందులు వచ్చి నాశనం చేస్తున్న విషయాన్ని లిఖిత పూర్వకంగా అటవీ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే చట్టపరంగా నియమించిన హంటర్(షూటర్) ద్వారా అడవి పందులను చంపేస్తారన్నారు. రైతులు సొంత నిర్ణయాలు తీసుకుంటే చట్టపరంగా చర్యలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దాంతి ప్రార్థసారథి, పరిగి,కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్లు పరుశరాంరెడ్డి, ఆంజనేయులు, డీసీసీ కార్యదర్శి కె.హన్మంత్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు కృష్ణ, తావుర్యానాయక్, అటవీ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బెల్టుషాప్‌లు ఎత్తివేయండి

తాండూరు ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి



ఎక్సైజ్ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న మహిళలు

తాండూరు, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): పాత తాండూరులో రాత్రి పగలు తేడా లేకుండా నడుపుతున్న బెల్టు షాప్‌లను ఎత్తివేయాలని స్థానిక మహిళలు శనివారం తాండూరు ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించారు. విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తుండటంతో చిన్నారులు, యువకులు మద్యానికి బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలంటూ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

ఆ రెండింటి పైనే


గురి



జిల్లాలో స్థానిక ఎన్నికల సమరం ఆసక్తిగా మారింది. జెడ్పీ పీఠం దక్కించుకునేందుకు వివిధ పార్టీలు పోటీ పడుతున్నాయి. అయితే జిల్లా పరిషత్ చైర్మన్ స్థానం ఎస్సీ మహిళకు రిజర్వ్ అయ్యింది. అలాగే కందుకూరు, షాబాద్ జెడ్పీటీసీ స్థానాలు కూడా ఎస్సీ మహిళలకే కేటయించారు. ఈ రెండు స్థానాల్లో గెలిచిన మహిళల్లో ఒకరికి జెడ్పీ పీఠం దక్కే అవకాశాలున్నాయి. దీంతో ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. అనేక మంది కీలక నేతలు తమ కుటుంబీకులను రంగంలో దింపే యత్నాలు చేస్తున్నారు.

ఆసక్తిగా కందుకూరు, షాబాద్ జెడ్పీటీసీ స్థానాలు

- ఈ రెండూ ఎస్సీ మహిళలకు కేటాయింపు
- ఇక్కడ గెలిచిన వారిలో ఒకరికి జెడ్పీ పీఠం దక్కే చాన్స్
- పోటీకి పలువురి మొగ్గు
- ఎస్సీ జనరల్ స్థానాల్లోనూ మహిళలను దించే అవకాశం





(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో రాజకీయం మరింత వేడెక్కింది. సర్పంచ్, వార్డు, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు స్థానిక నేతలు సిద్ధమవుతున్నారు. రిజర్వేషన్లు కూడా ఖరారు కావడంతో ఎన్నికల్లో సీటు సంపాదించడంతో పాటు విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే వ్యూహరచన చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా సర్పంచ్, వార్డు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలను ఎన్నుకుంటారు. ఇలా ఎంపీటీసీలు ఎన్నికైన వారు ఎంపీపీలను (మండల పరిషత్ అధ్యక్షులు), జెడ్పీటీసీలు జిల్లా పరిషత్ చైర్మన్‌ను ఎన్నుకుంటారు. కీలకమైన ఈ పదవులను సొంతం చేసుకునేందుకు రాజకీయ నేతలతో పాటు వివిధ పొలిటికల్ పార్టీలు పోటీపడుతుంటాయి. అయితే ఇపుడు జరిగే స్థానిక ఎన్నికల్లో జిల్లాలోని రెండు జెడ్పీటీసీ స్థానాలు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. ఎందుకంటే ఇక్కడ నుంచి గెలుపొందిన వారికే జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం దక్కే అవకాశాలు ఉన్నాయి. దీనికి జిల్లా పరిషత్ చైర్మన్ స్థానం ఎస్సీ మహిళకు

మిగతా 7వ పేజీలో...

ప్రజావాణి రద్దు

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దద చేస్తున్నట్లు కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రజలంతా గమనించి సహకరించాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు ఎవరూ కలెక్టరేట్‌కు రావద్దని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

10న క్రీడాకారుల ఎంపిక

పరిగి, అక్టోబరు 4 ఔ(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10వ తేదీన అండర్-14, అండర్-17 బాల, బాలికలకు షటిల్, బాడ్మింటన్ టోర్నమెంట్ కమ్ ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి అనంతయ్య, జోనల్ కార్యదర్శి ఎండీ ఖాజా తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఆధార్‌కార్డు, స్కూల్ బోనోఫైడ్ పత్రాలను తమ వెంటనే తీసుకరావాలని సూచించారు. 7వ తేదీ లోపు ఎంట్రీలు ఇవ్వాలని సూచించారు. పూర్తి వివరాలు 9701586893, 8187891391 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.



భేటీలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు

జెడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుంటాం

వికారాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జెడ్పీ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని మాజీ ఎమ్మెల్యేలు ధీమా వ్యక్తం చేశారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నివాసంలో మాజీ ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, పైలెట్ రోహిత్‌రెడ్డి బేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల పైన సుదీర్ఘంగా చర్చించారు. త్వరలో నలుగురు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి చర్చిస్తామని తెలిపారు.



సమాజహితమే

అభిమతం

సమస్య ఏదైనా పరిష్కారం కావాల్సిందే

- సినిమా, రైల్వే, చెరువుల ఆక్రమణపై న్యాయ పోరాటం
- తాండూరు కాలుష్యంపై ప్రజలకు కనువిప్పు
- కృత్రిమ ఫూట్ అమరిక క్యాంపు ఏర్పాటుతో గుర్తింపు
- ఎన్‌జీటీలో పలు కేసులు వేసిన సామాజికవేత్త
- రాజ్‌గోపాల్ సార్డా పోరాటాలపై ప్రత్యేక కథనం

Sunday Special

ఆయన ఎప్పుడూ బిజీగా ఉండే ఓ నాపరాళ్ల వ్యాపారి. ఎంత బిజీగా ఉన్నా సమాజానికి మంచి చేసేందుకు ఎప్పుడూ న్యాయ పోరాటాలు చేస్తూ అందరి దృష్టిని ఆకరిస్తుంటాడు. సినిమా, కాలుష్య బోర్డు, చెరువుల ఆక్రమణ, దివ్యాంగులకు కృత్రిమ కాలు అమరిక, రైల్వే.. ఇలా శాఖలు ఏవైనా న్యాయ పోరాటం ప్రారంభించాడంటే విజయం వరించాల్సిందే. సదా సమాజ హితమే అభిమతంగా పని చేస్తున్న తాండూరుకు చెందిన రాజ్‌గోపాల్ సార్డా పోరాటలపై ప్రత్యేక కథనం.



జైపూర్ ఫూట్ అమరిక కార్యక్రమానికి వచ్చిన గవర్నర్ కృష్ణకాంత్‌తో రాజ్‌గోపాల్ సార్డా (ఫైల్)

తాండూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణానికి చెందిన నాపరాళ్ల వ్యాపారి రాజ్‌గోపాల్ సార్డా తన ఒంటరి పోరుతో సమాజ బాగు కోసం కృషి చేయడం ఆయనకు పరిపాటి. తీరక సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటాడు. ఆయన 1994లో మార్వాడీ యువమంచ్ ప్రతినిధిగా తాండూరులోని దివ్యాంగులకు జైపూర్ ఫూట్(కృత్రిమ కాలు) అమరిక

మిగతా 7వ పేజీలో...

వాయు కాలుష్యంపై పోరాటం

తాండూరు పట్టణంలో ఎక్కడా లేని విధంగా వాయు కాలుష్యం ఉన్నట్లు ఆయన పోరాటంతో దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిపోయింది. ఈ విషయమై కాలుష్య నియంత్రణ మండలికి పలుమార్లు ఫిర్యాదు చేసిన కారణంగా వాయు నాణ్యత కొలిచే పరికరాన్ని ఏర్పాటు చేసి పరీక్షించారు. అనంతరం తాండూరు అత్యంత కాలుష్య పట్టణంగా 100 మిల్లీ గ్రాములు ఉండాల్సిన సూక్ష్మ ధూళి కణాలు 622 మిల్లీ గ్రాములు ఉన్నట్లు గుర్తించారు. నెల రోజుల్లో 100 గ్రాముల స్థాయికి వచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో జాతీయ హరిత ట్రిబ్యూనల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య కార్యదర్శులతోపాటు కలెక్టర్, సబ్ కలెక్టర్‌పైన కూడా కేసులు వేస్తానని ఆయన హెచ్చరించారు.



మేడ్చల్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

మేడ్చల్‌లో 20, వికారాబాద్‌లో 01

మద్యం దుకాణాలకు ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు

మేడ్చల్/వికారాబాద్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడ్చల్ ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని 118 మద్యం దుకాణాలకు శనివారం వరకు కేవలం 20 దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం సెప్టెంబర్ 26 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న విషయం విదితమే. 18వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం ఉంది. అలాగే వికారాబాద్ జిల్లాలో మద్యం దుకాణాల కోసం గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు దాఖలయ్యేలా చూడాలని పైనుంచి ఒత్తిళ్లు ఉండగా, క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితులు కనిపించడం లేదు. శుక్రవారం వరకు జిల్లాలోని మొత్తం 59 దుకాణాలకు కేవలం ఒకే ఒక దరఖాస్తు దాఖలైంది. అయితే రెండేళ్ల కిందట వచ్చిన దరఖాస్తుల కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ అధికారులు ధీమాతో ఉన్నారు. మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేయాలన్న వ్యాపారుల ఆసక్తి ముందు దరఖాస్తు ఫీజు పెంపు ప్రభావం అంతగా ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రేషన్ బ్యాగుల పంపిణీకి బ్రేక్



కులకచర్ల, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులకు ఈ నెల నుంచే రేషన్‌తో పాటు మూడు రంగులు, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఆరు గ్యారెంటీలను ముద్రించిన బ్యాగ్‌లను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ, గత నెల 29 నుంచి స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఈ బ్యాగ్‌ల పంపిణీకి బ్రేక్ పడింది. కాగా, ఇప్పటికే రేషన్ షాపులకు బియ్యంతో పాటు ఈ బ్యాగ్‌లు చేరుకున్నాయి.



ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, ఇన్‌చార్జిలతో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

అభ్యర్థుల ఎంపికలో సర్వే కీలకం

- ఉమ్మడి జిల్లా నేతలతో మంత్రి శ్రీధర్‌బాబు కీలక భేటీ
- అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆదేశం
- హాజరైన డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో దింపే అభ్యర్థులను ఎంపిక చేసేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జిల నుంచి ఒక్కో స్థానానికి ముగ్గురు చొప్పున ఇప్పటికే పేర్లు సేకరించిన అధినాయకత్వం ఈ జాబితాను కాచి వడబోస్తోంది. ఇందులో గెలుపు గుర్రాలను ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు శనివారం పార్టీ నేతలకు ఈ విషయం వెల్లడించారు. శనివారం మంత్రి శ్రీధర్‌బాబు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు చెందిన డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలతో కీలక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతినియోజకవర్గంలో పార్టీ బలాలు, బలహీనతలపై సమీక్షించారు.

సమన్వయ లోపం రానివ్వొద్దు

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో సమన్వయ లోపం రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, గత ప్రభుత్వ వైఫల్యాలు, అక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు అభ్యర్థుల ఎంపికపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి

మిగతా 8వ పేజీలో...

హోటళ్లలో పత్తాలేని తనిఖీలు

కుళ్లిన పదార్థాలు, అపరిశుభ్రత

తాండూరు బల్దియాలో ఇష్టారాజ్యం

6



ఆటో పార్కింగ్‌పై ఘర్షణ

పలువురిపై కేసు నమోదు

కీసర దాయర రోడ్డులో ఘటన

8



ప్రాజెక్టు అలుగు నీటిలో పర్యాటకుల సందడి

కోట్‌పల్లి ప్రాజెక్టులో

సందర్శకుల సందడి

ధారూరు మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు శనివారం సందర్శకులతో కిటకిటలాడాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు రావడంతో ఆ ప్రాంతమంతా కళకళలాడింది. సందర్శకులు మొదట ప్రాజెక్టు అలుగు నీటిలో కేరింతలు కొడుతూ సెల్ఫీలు, ఫొటోలు దిగుతూ సందడి చేశారు. మరి కొంతమంది పర్యాటకులు ప్రాజెక్టు నీటిలో సరదాగా బోటింగ్ చేస్తూ ఉల్లాసంగా గడిపారు.

-ధారూరు, అక్టోబరు4(ఆంధ్రజ్యోతి)



ప్రాజెక్టు నీటిలో బోటింగ్ చేస్తున్న సందర్శకులు

హోటళ్లలో పత్తాలేని తనిఖీలు

- కుళ్లిన పదార్థాలు, అపరిశుభ్రంగా వంట గదులు
- ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్ ప్రజల ప్రాణాలతో చెలగాటం
- పత్తాలేని ఫుడ్ ఇన్‌స్పెక్టర్..
- తాండూరు బల్దియాలో ఇష్టారాజ్యం

తాండూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): నెలకొక్కసారైనా తనిఖీలు చేయాల్సిన అధికారులు పత్తా లేకపోవడంతో హోటళ్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తాండూరు బల్దియాలోని హోటళ్లు అపరిశుభ్రంగా, ఆహారపదార్థాల తయారీలో నాణ్యత పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాండూరు పట్టణానికి వివిధ గ్రామాల నుంచి పది వేల మందికి పైగా వస్తుంటారు. తమ పనులు పూర్తి చేసుకొని వివిధ హోటళ్లలో భోజనం, టిఫిన్లు చేస్తుంటారు. జనాభా రద్దీతో హోటళ్లు, రెస్టారెంట్‌లు, దాబాలు, రోడ్లపై తినుబండరాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో విక్రయాలు పెరిగిపోయాయి. అందంగా ఉన్న రెస్టారెంట్లకు వెళ్తే వంట గదులు అధ్వానంగా ఉంటున్నాయి. కుళ్లిన పదార్థాలు, గడువు ముగిసిన మసాలాలు, తక్కువ ధరకులభించే పురుగు పట్టిన కాజు, కుళ్లిన మాంసం, వాడిన నూనెతో ఆహారపదార్థాలు తయారు చేస్తున్నట్లు గతంలో నిర్వహించిన తనిఖీల్లో వెలుగులోకి వచ్చాయి. పట్టణంలోని ప్రముఖ రెస్టారెంట్‌లో కాలం చెల్లిన కారంపొడి ప్యాకెట్లు, ఎక్కువకాలం నిల్వచేసిన పదార్థాలు గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న కిచెన్ గదులను గుర్తించి హెచ్చరికలతో సరి పెట్టారు. దీంతో హోటళ్ల నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.


దుర్గా హోటల్‌లో బిర్యానిలో బొద్దింక(ఫైల్)


తనిఖీ చేస్తున్న అధికారులు (ఫైల్)

నెలకోసారి.. తనిఖీలేవి?

తాజాగా తాండూరులో అతి పెద్ద దుర్గా గ్రాండ్యూర్‌లో నిర్వాహకుల నిర్లక్ష్యం బయటపడింది. చికెన్ బిర్యానిలో బొద్దింక రావడంతో వినియోగదారుడు ఫిర్యాదు చేస్తే బల్దియా అధికారులు జరిమానా విధించి మమాఅనిపించారు. బల్దియా అధికారులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి పట్టణంలో హోటళ్లు, రెస్టారెంట్లను తరుచూ తనిఖీలు చేయాలని పలువురు కోరుతున్నారు. ఇటీవల కలెక్టరేట్‌లో ఆహార భద్రత కమిషనర్ మున్సిపల్ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. హోటళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి లోపాలుంటే చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే కనీసం నెలలో ఒకసారైనా తనిఖీలు చేయాల్సిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పత్తా లేకుండా పోయారు. జిల్లా మొత్తం ఒకరే ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉండడంతో ఆయన జిల్లా హెడ్‌క్వార్టర్‌కే పరిమితమవుతున్నారు.

హోటళ్లలో తరుచూ తనిఖీలు చేస్తాం



ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నాం. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, బల్దియా సిబ్బంది సంయుక్తంగా హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను తనిఖీ చేస్తాం. కలుషితమైన ఆహారం విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతోపాటు భారీ జరిమానాలు విధిస్తాం.

- యాదగిరి, మున్సిపల్ కమిషనర్, తాండూరు


టాస్ వేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

అట్టహాసంగా క్రికెట్ పోటీలు

ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగిలోని మినీ స్టేడియంలో శనివారం డిస్ట్రిక్ట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పరిగి మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి, తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాల్గొని క్రీడాకారులతో కరచాలనం చేసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధాంతి పార్థసారథి, పరిగి, కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్లు బి.పరశురాంరెడ్డి, బీఎస్ అంజనేయులు, డీసీసీ కార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు ఇ.కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు బి.ప్రవీణ్‌రెడ్డి, సురేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): అత్యవసర సమయంలో పేదలకు సహాయపడుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన పత్తి సబిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా ఉంటుందని తెలిపారు. ఆసుపత్రి పాలైన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, శ్రీశైలం, రవి కుమార్, గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

- మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్‌ను మరింత బలోపేతంచేయడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. దసరా పండగను పురస్కరించుకొని శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు మీర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, కరుణాకర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, ఏజీ అంజయ్యగౌడ్, లచ్చానాయక్, రాజశేఖర్‌రెడ్డి, ఆనంద్, కెజసదానంద్‌గౌడ్, జంగయ్య, దీక్షిత్ రెడ్డి, రవీందర్, ఇందిరదేవేందర్, మేఘనాత్‌రెడ్డి, కార్తీక్, పరంజ్యోతి, రామకృష్ణ పాల్గొన్నారు.


సబితాఇంద్రారెడ్డితో బీఆర్ఎస్ నేతలు

'భగీరథ' సరఫరాలో నిర్లక్ష్యం..

చేవెళ్ల : గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో నిర్లక్ష్యం తగదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో చిన్నపిల్లలు బోరు మోటారు నుంచి నీళ్ల పట్టుకోవడం చూసి అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే తన వాహనాన్ని ఆపి కాసేపు పిల్లలతో మాట్లాడారు. నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీరు సరఫరా సక్రమంగా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామల్లో ప్రజలకు తాగునీటి కష్టాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్ పాలనలో ఉన్న నీటి కష్టాలు మళ్లీ సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో చూస్తున్నామని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై స్పష్టత ఇవ్వాలి

మోమిన్‌పేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవరంపల్లి, టేకులపల్లి గ్రామాల్లో శనివారం సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, జిల్లా కమిటీ సభ్యుడు సతీశ్ పర్యటించారు. ట్రిపుల్‌ఆర్ బాధితులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలు సేకరించకుండా బలవంతంగా భూసేకరణ చేయడం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. పాలకులు నియంత పోకడలను ఆపాలన్నారు. ఇందుకు నిరసనగా ఈనెల 6వ తేదీన సీపీఎం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏ ఎదుట నిర్వాసితులతో ధర్నా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌ను ఎందుకు మార్చుతున్నారో స్పష్టత ఇవ్వాలన్నారు. కొంతమంది పెద్దల ప్రయోజనాల కోసం సామాన్య రైతుల జీవితాలతో ఆడుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో లంక కృష్ణారెడ్డి, శశికళ, నాగిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నర్సిములు, ప్రభు, సిధారెడ్డి, బాబు, బాల్‌రాజ్, అనిల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, సీహెచ్.రవి, మానెయ్య, నర్సిములు, దేవయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్, తదితరులు

ఆర్థిక అసమానతలను అంతం చేయాలి

యాలాల, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఆర్థిక అసమానతలను అంతం చేయడమే కేవీపీఎస్ లక్ష్యమని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య అన్నారు. మండల కేంద్రంలో కేవీపీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేవీపీఎస్ మండల ఇన్‌చార్జి నెత్తి నర్సింహులు కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మల్కయ్య మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని ప్రత్యేక అసమానతలు కులం రూపంలో కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో దళితులపై ఏమూలన ఏ చిన్న దాడి జరిగినా బాధితులకు బాసటగా కేవీపీఎస్ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారం రవికుమార్, మెట్టి నర్సింహులు, వడిచర్ల లాలప్ప, జోగు రమేష్, కమలాపూర్ నర్సింహులు, పి.శివప్ప, బింగి సాయప్ప, కొప్పుల అశోక్, మలిగేరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


కేవీపీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాంగ్రెస్ నుంచి గులాబీ గూటికి..

బొంరాస్‌పేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏర్పుమళ్ల గ్రామానికి చెందిన గంజిపల్లి పెద్ద రామయ్య, కోడిముక్కు ప్రేమలయ్య, ఎర్రోళ్ల వెంకటయ్యతోపాటు 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో శనివారం వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా వడిచర్ల గ్రామానికి చెందిన సత్తయ్యతోపాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, నాయకులు మహేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుభాన్‌రెడ్డి, గుండుగారి తిరుపతయ్య, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

విద్యార్థినుల మృతికి సంతాపం

దుద్యాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతికి చెందిన ప్రణతి, 8వ తరగతికి చెందిన రుక్షిత శుక్రవారం ప్రమాదశాత్తు చెరువులో మునిగి మృతి చెందిన విషయం విధితమే. ఈ ఘటనతో మండలంలోని అల్లిఖాన్‌పల్లిలో విషాధఛాయలు అలుముకున్నాయి. శనివారం దుద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మృతికి ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విజయరామారావు, ఉపాధ్యాయులు మల్లప్ప, రవీందర్‌గౌడ్, సుధాకర్‌రావు, ముకుందరెడ్డి, రమేశ్, వహీద్, నరహరిరెడ్డి, సాలిబాయి, మాధవి, నవీన, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


పాఠశాలలో సంతాపం తెలుపుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఎంబీబీఎస్ సీటు సాధించిన అఖిలేశ్‌యాదవ్



కొడంగల్/దుద్యాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ పట్టణానికి చెందిన అఖిలేశ్ యాదవ్ నీట్‌లో మెరుగైన ర్యాంకు సాధించి ఉచితంగా ఎంబీబీఎస్ సీటు సాధించాడు. జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షలో 469 మార్కులు వచ్చాయి. దీంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వచ్చింది. శనివారం కళాశాలలో జాయిన్ అయినట్లు విద్యార్థి అఖిలేష్‌యాదవ్ తండ్రి పృథ్వీరాజ్ తెలిపారు.

దుద్యాల నుంచి మౌనిక..

దుద్యాల మండలంలోని కుదురుమళ్ల గ్రామానికి చెందిన డి.మౌనికగౌడ్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. రెండో కౌన్సెలింగ్‌లో రాజన్నసిరిసిల్ల మెడికల్ కాలేజీలో సీటు రావడంపై గ్రామస్తులు మౌనిక గౌడ్‌ను శనివారం అభినందించారు. మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థిని ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు.


కాలేజీ వద్ద కుటుంబ సభ్యులతో మౌనిక



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

దుర్గాదేవిగా అమ్మవారు

ఆమనగల్లు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రోత్సవాలు దేదిప్యమానంగా కొనసాగుతున్నాయి. వేడుకల నేపథ్యంలో ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో అలంకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు. శనివారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తి శ్రద్ధలతో హోమం నిర్వహించారు. ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బికుమాండ్ల నర్సింహ, డాక్టర్ శ్రీనివాస్, అర్థం లక్ష్మయ్య, సుండూరు శేఖర్, పాండయ్య, కొరివి వెంకటయ్య, చంద్రశేఖర్, శ్రీధర్, మల్లేశ్, కండె సుమన్, లింగయ్య, భాస్కర్, మంచనిరాజు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

ఘనంగా గ్యార్మీ

తలకొండపల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మహబూబ్ సాని దర్గా వద్ద గ్యార్మీ సందల్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జమా మసీద్ అధ్యక్షుడే మహ్మద్ ఖాజా పాషా, మహ్మద్ గౌస్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్యార్మీ జెండాతో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహబూబ్ సాని దర్గా వద్ద చాదర్ కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఉస్మాన్, సమీ, రఫీ, సయ్యద్ ఖాజా, ఖాదర్, మహబూబ్ అలీ పాల్గొన్నారు.

ప్రారంభం కాని కోనాపూర్ రోడ్డు విస్తరణ పనులు



ఆమనగల్లు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కోనాపూర్ రోడ్డు విస్తరణ పనులు నెలలు గడుస్తున్నా ప్రారంభం కావడం లేదు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి నుంచి కోనాపూర్, ఆకుతోటపల్లి, దొడ్లపహాడ్, అప్పారెడ్డిపల్లి మీదుగా మాడుగుల మండల కేంద్రం వరకు 21 కిలో మీటర్ల బీటీ రోడ్డు విస్తరణకు ప్రభుత్వం గతేడాది రూ.45 కోట్లు మంజూరు చేసింది. జూలై 11న మాడుగుల మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రులు దామోదార రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. రోడ్డు విస్తరణ పనులకు మార్కింగ్ వేసినప్పటికీ నేటికీ పనులు ప్రారంభించలేదు. సింగిల్ రోడ్డుతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవ తీసుకొని పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా గుంత



కేశంపేట, అక్టోబర్ 4(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ - మక్తామాదారం ప్రధాన రహదారిపై ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామం మలుపు వద్ద ఓ చిన్న గుంత ఏర్పడింది. నిత్యం వెళ్తున్న వాహనాలు గుంతలో పడుతుండడంతో ఒక వైపు పూర్తిగా బీటీ తేలిపోయి ప్రమాదకరంగా మారింది. మలుపు వద్ద రాత్రి సమయాల్లో గుంత కనపడక ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయించాలని వాహనదారులు కోరుతున్నారు.



నీళ్లపల్లి మార్గంలో ఓ వ్యవసాయ బావిలో భూమికి సమాంతరంగా నీళ్లు

పైపైకి గంగమ్మ

చేతికందేలా బావుల్లో నీళ్లు.. హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

బషీరాబాద్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. బషీరాబాద్ మండలంలో పలు చోట్ల భూగర్భ జలాల నీటి మట్టం పెరిగి వ్యవసాయ బోర్లు, బావుల్లో నీటి ఊటలు భారీగా పెరిగాయి. మండల పరిధిలోని కాశీంపూర్‌తండా శివారులోని ఓ బోరులో ఇటీవల విద్యుత్ మోటారు సహాయం లేకుండానే నీరు ఉబికి వస్తోంది. అలాగే నీళ్లపల్లి మార్గంలో గోమరేల్లమ్మ వాగు పక్కన ఓ వ్యవసాయ బావి భూమికి సమాంతరంగా నిండుకుని నీటితో కళకళలాడుతోంది. వాల్యానాయక్ తండా శివారు చెరువు దిగువ భాగన వ్యవసాయ బావి నిండు కుండలా మారింది. ఆయా గ్రామాల్లో బోరు బావుల్లో నీటి మట్టాలు పెరిగి పుష్కలంగా నీటిని చిమ్ముతున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



వెల్జాల్ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తలకొండపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని చాటాయి. ఏటా దసరా వేడుకల అనంతరం గ్రామంలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తారు. శనివారం రాత్రి నిర్వహించిన వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగు, రంగుల పూలతో బతుకమ్మలను అలంకరించుకొని స్థానిక ప్రధాన కూడలిలో ఉంచి గౌరమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం ఆడిపాడి స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీటీసీలు అంబాజీ, శ్రీనివాసమూర్తి, మాజీ సర్పంచ్ సంగీత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.



వేలంలో దక్కించుకున్న చీరను అందుకుంటున్న సందప్ప దంపతులు

పోటాపోటీగా చీరల వేలం

దుద్యాల, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుద్యాల మండల వ్యాప్తంగా అమ్మవారి చీరల వేలం పోటాపోటీగా జరిగింది. భక్తులు 11 రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని హస్నాబాద్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపాల వద్ద నిర్వహించిన అమ్మవారి చీరల వేలంలో భక్తులు పాల్గొన్నారు. గౌడ్స్ కాలనీలో రూ.లక్షా 15 వేలకు బాలగౌడ్, గాంధీచౌక్ వద్ద రూ.లక్షా 17 వేలకు గోపాల్, ఆనంద్, వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద రూ.35 వేలకు బోయిని సందప్ప దక్కించుకున్నారు.

సమాజహితమే అభిమతం

(ఐదో పేజీ తరువాయి)

కోసం పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టి అప్పటి గవర్నర్ కృష్ణకాంత్ చేత ఆ కార్యక్రమాన్ని ప్రారంభింపజేశారు. దానిద్వారా 656 మంది కాళ్లు లేని వారికి కృత్రిమ కాలును అమర్చి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందారు. 1996 నుంచి 1999 వరకు తాండూరు పట్టణ మార్వాడీ యువ మంచ్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా పని చేసిన ఆయన 1996లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాండూరులో నేత్ర సేకరణ శిబిరాన్ని ఏర్పాటు చేయించారు.

‘భారతీయుడు’ సినిమాపై పోరాటం

1996లో భారతీయుడు సినిమాలో మార్వాడీలను కించపరిచేలా ఉన్న సంభాషణలపై రాజ్‌గోపాల్ తీవ్రంగా స్పందించారు. ఆ సినిమా నుంచి ఆ వ్యాఖ్యలు తొలగించాలని నిర్మాతపై హైకోర్టులో కేసు వేశారు. పలుసార్లు విచారణ అనంతరం ఆ వ్యాఖ్యలను తొలగిస్తూ నిర్మాత కోర్టుకు సమాధానం చెప్పుకున్నారు. తమ కులం కోసం చేసిన మొదటి పోరాటంలో విజయం సాధించారు.

రైల్వేశాఖపై పోరాటం

తాండూరు పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం పక్కన గూడ్స్ రైళ్లలో సిమెంటు లోడింగ్ వల్ల పరిసర ప్రాంత ప్రజలకు, ప్రయాణికులు డస్ట్‌తో ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని గుర్తించిన రాజ్‌గోపాల్ రైల్వే ఉన్నతాధికారులకు 2014 నుంచి ఫిర్యాదులు చేస్తున్నా స్పందించకపోవడంతో ఏకంగా కేంద్ర సమాచార కమిషనర్ కార్యాలయంలో తాండూరు రైల్వే సూపరింటెండెంట్ సమాచార అధికారిపై కేసు వేశారు. దీంతో స్పందించిన రైల్వే అధికారులు 2015, ఏప్రిల్ 15వ తేదీన అక్కడ సిమెంటు లోడింగ్ నిలిపివేయాలంటూ శాశ్వత విముక్తి కల్పించారు.

చెన్నై ఎన్‌జీటీలో పలు కేసులు

తాండూరులోని గొల్ల చెరువు అన్యాక్రాంతం, మురుగు నీరు చేరిక, చిలుక వాగు కబ్జాలు తదితర అంశాలపై ఆయన చెన్నైలోని జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో కేసులు వేశారు. పలు శాఖల అధికారులను ప్రతివాదులుగా చేరుస్తూ కేసులు వేశారు. గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కేసులను స్వీకరించి విచారణ ప్రారంభించడంతో ప్రభుత్వ అధికారులు ప్రత్యామ్నాయంగా సమస్యల పరిష్కరానికి దృష్టి సారించారు.సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి పలు అంశాలపై కోర్టును ఆశ్రయిస్తున్నారు.

ఆ రెండింటి పైనే గురి

(ఐదో పేజీ తరువాయి)

రిజర్వుడు కావడమే కారణం. జిల్లాలో 21 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, ఇందులో మూడు స్థానాలు ఎస్టీలకు, నాలుగు స్థానాలు ఎస్సీలకు, తొమ్మిది బీసీలకు రిజర్వు చేయగా, అయిదు జనరల్ స్థానాలుగా ఉన్నాయి. అయితే ఈసారి జిల్లా పరిషత్ చైర్మన్ స్థానం ఎస్సీ మహిళకు కేటాయించారు. ఎస్సీలకు శంకరపల్లి, చేవెళ్ల, కందుకూరు, షాబాద్ జెడ్పీటీసీ స్థానాలు రిజర్వు చేయగా ఇందులో కందుకూరు., షాబాద్ జడ్పీటీసీ స్థానాలను ఎస్సీ మహిళలకు కేటాయించారు. దీంతో కందుకూరు, షాబాద్ జడ్పీటీసీ స్థానాల్లో గెలిచిన మహిళలకే జిల్లాపరిషత్ చైర్మన్ అయ్యే అవకాశాలు దక్కనున్నాయి. అయితే రాజకీయ పార్టీలు ఈ రెండు చోట్ల తమకు గెలుపు అవకాశాలపై అనుమానాలు ఉంటే ఎస్సీ జనరల్ స్థానాలైన చేవెళ్ల, శంకర్‌పల్లి స్థానాల్లో కూడా మహిళలనే రంగంలో దింపే అవకాశాలు లేకపోలేదు. కానీ కందుకూరు. షాబాద్ జెడ్పీటీసీ స్థానాల్లో మాత్రం కచ్చితంగా ఎస్సీ మహిళలే పోటీ చేయాల్సి ఉండడంతో ఇక్కడ నుంచి బరిలో దిగి గెలిచే వారికే ఎక్కువ లక్కీచాన్స్ ఉంటుంది. ఇందువల్ల ఈ రెండు స్థానాల్లో అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ పోటీచేసి గెలిచే మహిళామణుల్లో ఒకరికి జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం దక్కనుండడంతో అనేక మంది కీలక నేతలు తమ కుటుంబీకులను రంగంలో దింపే యత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల నుంచి ఈ రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు పలువురు పోటీపడుతున్నట్లు తెలిసింది. ఈ రెండింటిలో నగరానికి సమీపంలో ఉన్న కందుకూరు జెడ్పీటీసీ స్థానం నుంచి పోటీకి ఎక్కువ మంది ఆసక్తిచూపుతున్నారు. బయట నుంచి కొందరు ఇక్కడకు వచ్చి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందులో కొందరు ఎన్నికల్లో భారీగా ఖర్చు పెట్టేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే ఉమ్మడి జిల్లాలోని కొందరు కీలక నేతలు జిల్లా పరిషత్‌ను తమ గుప్పెట్లో పెట్టుకునేందుకు తమకు అనుకూలమైన వారిని బరిలో దింపి వారిని చైర్మన్ పీఠంపై కూర్చోపెట్టేందుకు ఇప్పటి నుంచే వ్యూహాలు రచిస్తున్నట్లు తెలిసింది. రంగారెడ్డిజిల్లాకు చెందిన నేతలతో పాటు వికారాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు నేతల పేర్లు కూడా ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

వైభవంగా కన్యకా పరమేశ్వరి శోభాయాత్ర



షాద్‌నగర్‌లో కన్యకాపరమేశ్వరి శోభయాత్రలో భక్తజన సందోహం

షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలో కన్యకాపరమేశ్వరి మాత శోభాయాత్ర శనివారం కనుల పండువగా జరిగింది. షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది శ్రీనివాస్‌గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు గబ్బుల శ్రీలత, యువజన సంఘం అధ్యక్షుడు దండు నవీన్ సంయుక్త ఆధ్వర్యంలో రంగరంగ వైభవంగా యాత్ర కొనసాగింది. స్థానిక ఆర్యవైశ్య దేవాలయం నుంచి ప్రత్యేకంగా విద్యుత్ కాంతులతో అలంకరించిన రథంపై కన్యకాపరమేశ్వరి మాత ఉత్సవ విగ్రహాన్ని పెట్టి మెయిన్‌రోడ్డు మీదుగా పరిగి రోడ్డులోని హనుమాన్ ఆలయం వరకు శోశాయాత్ర నిర్వహించారు. మహిళలు, బాలికలు సంప్రదాయ పద్ధతిలో కోలాటం ఆడుతూ సందడి చేశారు. డీజే పాటలకు అనుగుణంగా యువకులు, ఆర్యవైశ్య సంఘాల సభ్యులు స్టెప్పులు వేశారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రగతిని కాంక్షించి ప్రజలంతా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల్లో శనివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.2.50 లక్షల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని విపక్షాలు కుట్ర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత విపక్షాలు కనుమరుగు కాక తప్పదన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, జెల్ల రమేశ్‌గౌడ్, సూదిని శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్యగౌడ్, వెంకటేశ్వర్‌రావు, సురేందర్ రెడ్డి, సంపత్, విష్ణు, వీరయ్య, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల భూముల నుంచి ట్రిపుల్‌ఆర్ చేపట్టవద్దు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తంగెళ్లపల్లి గ్రామస్తుల వినతి



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

కొందుర్గు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పేదల పొలాల్లోంచి రీజనల్ రింగ్ రోడ్డు వెళ్తే మా పరిస్థితి ఏంటని, ఎలా బతకాలని ఆందోళన వ్యక్తం చేస్తూ శనివారం కొందుర్గు మండల పరిధిలోని తంగెళ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్వగ్రామంలో వినతిపత్రం అందజేశారు. ట్రిపుల్ ఆర్ వెళ్లే మార్గంలో ఒకటి, రెండు ఎకరాల్లోపు ఉన్న రైతులు మాత్రమే అధికంగా ఉన్నారని, అలైన్మెంట్ మార్చాలని కోరారు. రైతులు అధైర్య పడొద్దని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. చిన్న, సన్నకారు రైతులు భూములు కోల్పోకుండా న్యాయం చేయాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, మాజీ సర్పంచ్, బాల్‌రాజ్, రైతులు రవీందర్ రెడ్డి, వెంటయ్య, మల్లేష్ ఉన్నారు.

గ్రామ పాలన అధికారుల నియామకం

ధారూరు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలో తొమ్మిది మంది గ్రామ పాలన అధికారులను క్లస్టర్ల వారీగా నియమించామని ధారూరు తహసీల్దార్ సాజిదా బేగం తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. బీ.నరేష్‌ను అంతారం, నాగారానికి, డి.నర్మదకు గట్లేపల్లి, జి.బిందు మాధూరికి ధారూరు, బి.శ్రీనివాస్‌కు తరిగోపులకు, సయ్యద్ సమీర్‌ను నాగసమందర్, అల్లీపూర్‌కు, బసయ్య గౌడ్ కుక్కిందకు, బి.అంజమ్మను కేరెల్లికి, బి.రామకృష్ణను మున్నూర్‌సోమారానికి, బి.భీమయ్యను దోర్నాల్ క్లస్టర్‌లను కేటాయించినట్లు వివరించారు.

అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానం ఫోకస్

- కాంగ్రెస్ అధిష్ఠానానికి చేరిన జెడ్పీటీసీ అభ్యర్థుల జాబితా
- తాండూరు జెడ్పీటీసీ స్థానానికి తీవ్ర పోటీ



పెద్దేముల్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్

తాండూరు/బషీరాబాద్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రతి మండలం నుంచి జెడ్పీటీసీ టికెట్ ఆశిస్తున్న ముగ్గురు పేర్లను పంపించాలన్న పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు శనివారం తాండూరు నియోజకవర్గం నుంచి పలు మండలాల్లో సమావేశాలు నిర్వహించారు. ఆశావహుల పేర్లను ఆధిష్ఠానానికి పంపించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ద్వారా జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు జాబితా చేరింది. యాలాల మండలం జెడ్పీటీసీగా డాక్టర్ విహాసినీత్, డాక్టర్ సంపత్ పేరును పరిశీలనకు పంపారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీగౌడ్ కూడా యాలాల మండల జెడ్పీటీసీ టికెట్‌ను ఆశిస్తున్నారు. పెద్దేముల్ మండలంలో ఎస్టీ రిజర్వు కావడంతో ఆశావహుల సంఖ్య పెరిగింది. జెడ్పీటీసీ టికెట్‌ను యువనేత సురేష్, మహిళా నాయకురాలు సుమిత్ర, మాజీ ఎంపీటీసీలు శంకర్, బాబు సింగ్, రాము ఆశిస్తున్నారు. బషీరాబాద్ మండలం జెడ్పీటీసీ కోసం పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, యువ నాయకుడు అనిల్ కుమార్ గౌడ్ పేర్లు అధిష్ఠానంకు పంపించారు. తాండూరు మండలంకు సంబంధించి వెంకట్‌రెడ్డి, ఐనెల్లి హరీశ్వర్‌రెడ్డి, ఒగిపూర్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శరణు బసప్ప, మాజీ జెడ్పీటీసీ రవిగౌడ్, జగదీశ్వర్ పేర్లను అధిష్ఠానానికి పంపించారు. అత్యధికంగా తాండూరు మండలం నుంచే జెడ్పీటీసీ అభ్యర్థుల ఆశావహుల పేర్లు అధిష్టానానికి పంపించారు.

అభ్యర్థుల ఎంపికకు అంతర్గత చర్చలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీకి ఆసక్తి గల అభ్యర్థుల వివరాల సేకరణకు బషీరాబాద్ మండల కాంగ్రెస్ ముఖ్య నేతలు శనివారం కొర్విచెడ్‌ఘనిలో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆదేశానుసారం ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి, నవాంద్గీ సొసైటీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మిర్యాణం శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింహులు తదితరులు ప్రత్యేకంగా సమావేశమై ఆసక్తి గల అభ్యర్థుల పేర్లను సేకరించారు. జెడ్పీటీసీ స్థానానికి నవాంద్గీ సొసైటీ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, మాజీ జడ్పీటీసీ రాకేష్, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి అనిల్‌కుమార్‌గౌడ్, ఎంపీపీ పదవికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.వెంకటేష్, మాజీ ఎంపీపీ కరుణ, శ్రీహరి, ఆర్ఎంపీ వైద్యుడు నర్సింహులు పోటీకి ఆవకాశం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. జెడ్పీటీసీ పదవికి అజయ్‌ప్రసాద్, ఎం.రాకేష్, ఎంపీపీ పదవికి ఎస్.వెంకటేష్, ఎంపీపీ కరుణ గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు.

భూకబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



ధర్నా చేస్తున్న కేఎన్‌పీఎస్ నాయకులు

కొడంగల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): భూకబ్జాకు పాల్పడి కులం పేరుతో దూషించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కేఎన్‌పీఎస్ జిల్లా నాయకులు గుర్రం అభినవ్, చంద్రప్ప, నారాయణ, సతీశ్, అంజి తదితరులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం బాధిత కుటుంబసభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు. మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో అదే గ్రామానికి చెందిన పలువురు ఇంటి స్థలం కబ్జా చేశారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. రుద్రారం గ్రామ శివారులోని పంట పొలంలో ఇంటి స్థలంగా మార్చుకొని కబ్జా చేయడంతో పాటు కులం పేరుతో దూషించడం సరికాదన్నారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. ధర్నాలో బాధిత కుటుంబసభ్యులు, కేఎన్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

చంద్రవంచలో ఘనంగా ఉర్సు



సుదర్శన్‌రెడ్డిని సన్మానించిన నిర్వాహకులు

తాండూరు రూరల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చంద్రవంచ గ్రామంలో మహబూబ్ సుభాని దర్గా ఉర్సును శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మసీదు నుంచి గంధం జెండాలతో బ్యాండు మేళాల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చారు. దర్గా వద్దకు గ్రామానికి చెందిన పటేల్ సుదర్శన్‌రెడ్డి, పటేల్ రవిశంకర్, హరి సర్వోత్తంరావు చేరుకుని పూలు, గంధం పువ్వులు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కులమతాలకతీతంగా గ్రామస్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుదర్శన్‌రెడ్డి, రవిశంకర్ పటేల్, శేఖర్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. దర్గా జాతర సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలైన కరన్‌కోట్, ఓగీపూర్, బెల్కటూర్, చిట్టిఘనాపూర్, మిట్టబాస్పల్లి, గుంతబాస్పల్లి తదితర గ్రామాల నుంచి భక్తులు వచ్చి దర్శించుకున్నారు.

స్పీకర్‌కు శుభాకాంక్షలు



స్పీకర్‌కు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బంట్వారం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దసరా పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా స్పీకర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపారు. బంట్వారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజుస్వామి స్పీకర్‌కు తిరుపతి ప్రసాదం అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన ఐనాపూర్ గ్రామస్తులు



ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న అయినాపూర్ గ్రామస్తులు

దోమ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఈడిగి ఆశన్న గౌడ్ ఆధ్వర్యంలో దసరా పర్వదినాన్ని సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయినాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



మాజీ ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కొడంగల్‌లో శనివారం పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిశారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



దుర్గామాత శోభాయాత్రలో యువకులు

మోమిన్‌పేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా దుర్గామాత నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో దుర్గమాత అమ్మవారి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.

గెలుపు గుర్రాలపై నజర్

- రసవత్తరం కానున్న స్థానిక ఎన్నికలు
- గ్రామాల్లో జోరుగా చర్చ



కులకచర్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఎక్కడ చూసినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే ప్రధానంగా చర్చ జోరుగా సాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో ప్రధాన పార్టీలన్నీ గెలుపు గుర్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. ప్రజల మద్దతు ఉంటే విజయం సాధించే అవకాశం ఉన్న అభ్యర్థులపై ప్రధాన పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఈ క్రమంలో కులకచర్ల మండలంలో ఓ నాయకుడిని మూడు ప్రధాన పార్టీలు ఎలాగైనా తమ పార్టీలో చేరాలని ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. ప్రధాన పార్టీల నేతలు తమ అనుచరవర్గంతో ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

గతానికి భిన్నంగా నోటిఫికేషన్

ఎన్నికల సంఘం గతానికి భిన్నంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో నాయకుల్లో ఆందోళన నెలకొంది. గతంలో ముందుగా ఒక్క నోటిఫికేషన్ జారీ అయ్యేది. అయితే ఎంపీటీసీ ఎన్నికలు లేదా సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో ఏదో ఒకటి ముందు జరిగేవి. ఇలా జరగడం మూలంగా ముందుగా వచ్చిన ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఆ ఎన్నికల్లో మంచి ఓట్లు సాధించి, దరిదాపుల్లోకి వచ్చి ఓడిపోయారు. మరోసారి వెంటనే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి గెలిచే అవకాశం ఉండేది. కానీ ఈసారి సానుభూతి ఛాన్స్ లేకుండానే నేరుగా ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ వెంటనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఫలితంగా ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు సానుభూతిని మూటగట్టుకునే ఛాన్స్ లేకుండా పోయింది. గతంలో చాలా మంది అభ్యర్థులు సర్పంచ్ పదవికి ఓడిపోయి, మళ్లీ ఎంపీటీసీ ఎన్నికల్లో గెలిచారు. ముందుగా ఎంపీటీసీగా ఓడిపోయి తర్వాత సర్పంచ్‌గా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఏది ఏమైనా ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి.

తాండూరులో గొడవపై డీఎస్పీ విచారణ



సంగెంకలాన్‌లో ఇరువర్గాల ఘర్షణపై విచారణ జరుపుతున్న తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

తాండూరు రూరల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇరువర్గాల మధ్య జరిగిన గొడవపై సంగెంకలాన్‌లో తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి విచారణ చేపట్టారు. కరన్‌కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి గ్రామానికి వచ్చి గ్రామస్తులు, బాధితులతో మాట్లాడారు. గొడవకు దారితీసిన కారణాలపై వివరాలు తెలుసుకున్నారు. ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘర్షణ దాడల వరకు వెళ్లిందని, పలువురికి గాయాలైనట్లు స్థానికులు డీఎస్పీకి తెలిపారు. సంగెంకలాన్‌లో జరిగిన ఘటనపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు వీరేందర్‌రెడ్డి, రాంలింగారెడ్డి, అంజనేయులు, వడ్ల విజయ్‌కుమార్‌లు స్టేషన్‌కు ఎస్ఐతో మాట్లాడారు. సంగెంకలాన్‌లో జరిగిన ఘటనపై ఓ వర్గానికి చెందిన 11 మందిని కరన్‌కోట్ పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. వచ్చిన వారిని రాత్రి వరకు అక్కడే కూర్చోబెట్టారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాథోడ్ వినోద్ తెలిపారు.

ఆటో పార్కింగ్‌పై ఇరువర్గాల ఘర్షణ

- పలువురిపై కేసు నమోదు

కీసర, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆటో పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదంలో పలువురిపై కేసు నమోదు చేసి, బైండోవర్ చేసిన సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 29వ తేదీన సోమవారం కీసర దాయర రోడ్డులో సంత జరుగుతుంది. ఓ వర్గానికి చెందిన కొంతమంది ఆటోకు అడ్డుగా ఉన్న బైక్‌ను తీయాలని కీసర గ్రామానికి చెందిన మరో వర్గం యువకులను అడిగారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ విషయంపై పెద్ద మనషుల మధ్య పంచాయతీ పెట్టాలని నిర్ణయించుకున్నారు. శనివారం నిఖిత రెస్టారెంట్, తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న వెంచర్‌లో చర్చించే క్రమంలో తిరిగి ఇరువర్గాల వారు దాడి చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న వారిని అదుపు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన పలువురిపై 194(2) బీఎన్ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తామని సీఐ ఆంజనేయులు తెలిపారు. కేసు నమోదైన వ్యక్తులను తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి



కోటబాస్పల్లిలో ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

తాండూరు రూరల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు ఇంద్రారెడ్డి చేసిన సేవలు మరువలేనివని పలువురు అన్నారు. మాజీ మంత్రి ఇంద్రారెడ్డి జయంతిని కోటబాస్పల్లిలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని కోటబాస్పల్లి గ్రామంలో ఇంద్రారెడ్డి 71వ జయంతిని సిటికేబుల్ ఎండీ గొట్టిగ నర్సింహారెడ్డి(బాబు) సోదరుడు గొటిగ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన ఇంద్రారెడ్డి తాండూరు ప్రాంతంలో గని కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లోనే ఇంద్రారెడ్డి సతీమణి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కొనసాగుతున్నారని అన్నారు. ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నర్సింహారెడ్డి(బాబు) ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. కోటబాస్పల్లి గ్రామంలో విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు

దుద్యాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని దుద్యాల ఎస్సై యాదగిరి అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎవరైనా వ్యక్తులు, రాజకీయ పార్టీ, కులం, మతంపై దుష్ప్రచారం, అవమానకర వ్యాఖ్యలు, తప్పుడు వార్తలు లేదా ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికల ద్వారా, బహిరంగ వేదికల ద్వారా, ప్రత్యక్షంగా కానీ జరిగితే చట్టపరమైన నేరాలుగా పరిగణించబడతాయన్నారు. గ్రూప్‌లో సందేశాలు కేవలం అడ్మిన్స్ ద్వారానే పంపించాలన్నారు. అడ్మిన్ అనుమతిని ఉపయోగించి ఎవరైనా దుష్ప్రచారం చేస్తే ఆ అడ్మిన్ కూడా నేరానికి పాల్పడినట్లుగా పరిగణించి కేసులో భాగస్వామిగా చేస్తామన్నారు. ప్రయాణికులు రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లరాదన్నారు. ఒక వేళ అత్యవసర సమయాల్లో సంబంధిత పత్రాలను కలిగి ఉండాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు.

డెస్క్ బెంచీల వినియోగమెన్నడో?



జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని ఓ గదిలో డ్యూయల్ డెస్క్ బెంచీలు

బషీరాబాద్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని జీవన్గి జడ్పీ ఉన్నత పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు వచ్చాయి. మనఊరు- మనబడి పథకం కింద ఈ ఏడాది ఫిబ్రవరిలో 62డ్యూయల్ డెస్క్‌లు పాఠశాలకు సరఫరా కాగా ఓ గదిలో భద్రపరిచారు. నేటి వరకు డ్యూయల్ డెస్క్ బెంచీలను బిగించకుండా వదిలేయడంతో విద్యార్థులకు ఉపయోగపడటం లేదు. ఫలితంగా విద్యార్థులు పాత బెంచీల్లో కూర్చుంటున్నారు. ఈ విషయమై జీహెచ్ఎం విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా డ్యూయల్ డెస్క్ బెంచీలను బిగించి ఇవ్వకపోవడంతో దాదాపు ఏడు నెలలుగా కాటన్ బాక్సుల్లో ఉన్నాయని చెప్పుకొచ్చారు. పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మాదిరిగా అధునాతనమైన బెంచీలు వచ్చినా ఎవరూ పట్టించుకోపోవడంతో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

రేపటి నుంచి తిరుమలనాథ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన



తిరుమలనాథ స్వామి

పూడూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు తిరుమలనాథ స్వామి దేవాలయం-రాకంచర్ల వెంకటదాసు పీఠం సంస్థానంలో విగ్రహ పునఃప్రతిష్ఠాపన చేపట్టనున్నట్లు గ్రామ సంస్థాన్ పీఠాధిపతుల, భక్త బృందం సభ్యులు తెలిపారు. ఆలయంలో శిఖరం, ఆంజనేయస్వామి, సద్గురు వీరనాథ్ మహరాజ్, సద్గురు వెంకటనాథ్ విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నట్లు తెలిపారు. 6వ తేదీన ఉదయం 8గంటలకు ధ్వజారోహణం, విగ్రహాల ఊరేగింపు, గణపతిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విక్ వర్ధనము, నవగ్రహ, వాస్తు, సర్వతోభద్ర మండలం, యోగినిక్షేత్ర పాలకా అవగాహన, యాగశాల ప్రవేశం, అగ్నిమథనం, అగ్ని ప్రతిష్ఠ, నవగ్రహవాస్తు, 7వ తేదీన ఉదయం శాంతిపాదము, వేదపఠనం, మండప ఆవాహిత దేవతల షోడషోపచార పూజ, మూలమంత్ర మహోత్సవం, సాయంత్రం 6గంటల నుంచి ధార్మిక ప్రవచనం, భజన, 8వ తేదీన ఉదయం శాంతిపాదం, వేదపఠనం, మండప ఆవాహిత దేవతల పూజ, వెంకటదాసు మహరాజ్ చేత యంత్ర ప్రతిష్ఠాపన, విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణ ప్రతిష్ఠ, కళాన్యాసం, 9వ తేదీన సుదర్శన యాగం, పూర్ణాహుతి, మహామంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 5 గంటలకు అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ శోభరాజు బృందంతో అన్నమయ్య కీర్తనలు, 10వ తేదీన పవమాన యాగం, పూర్ణాహుతి, మహామంగళహారతి, సాయంత్రం ధార్మిక ప్రవచనం, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- జ్ఞాన తపోవనం యోగానంద మహర్షి



జెండా ఎగరవేస్తున్న యోగానంద మహర్షి

దుద్యాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రస్తు సమాజంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని జ్ఞాన తపోవనం యోగానంద మహర్షి అన్నారు. దుద్యాల, సోమ్లానాయక్ తండా మధ్యలో గల జ్ఞాన తపోవనం 4వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగానంద మహర్షి భక్తులకు సందేశం ఇచ్చారు. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరు ఆహార నియమాలు పాటించాలన్నారు. అనంతరం జ్ఞాన తపోవనం వద్ద కాషాయ జెండాను ఆవిష్కరించారు. మాతా మాణికేశ్వరీ, లక్ష్మారెడ్డి, ప్రాణ స్నాతకులు లక్ష్మమ్మ, ప్రభు ప్రపంచ మానవుల దుఃఖముల నివారణకు సంబంధించిన అంశాలపై భక్తులకు వివరించారు.

పేరుకుపోయిన చెత్త.. తరలింపునకు చర్యలు

- నెలల తరబడి అధికారుల నిర్లక్ష్యం
- ఎమ్మెల్యే ఆదేశాలతో కమిషనర్ చొరవ



అవుటర్ టోల్‌గేట్ వద్ద పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయిస్తున్న మాజీ వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్

ఘట్‌కేసర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ సమీపంలోని అవుటర్ టోల్ ప్లాజావద్ద పేరుకుపోయిన చెత్తను తరలించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. అవుటర్ టోల్‌గేట్‌కు ఆనుకొని ఉన్న సర్వీసురోడ్డు పక్కన చెత్తను నిల్వచేసి జవహర్‌నగర్‌కు తరలించేవారు. గతకొన్నినెలలుగా అధికారులు చెత్తతరలింపుపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో మున్సిపాలిటీలలోని ఆయా వార్డుల నుంచి నిత్యం వెలువడుతున్న చెత్త గుట్టలుగా పేరుకుపోయింది. ఇంతలో ఆ చెత్తకుప్పలకు నిప్పటించడంతో గతకొన్ని నెలలుగా కాలుతూనే ఉన్నది. ఆగస్టు చివరి వారంలో పోచారం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నిత్యానంద్ మంటలను ఆర్పివేయించి చెత్తను తిరిగి జవహర్‌నగర్‌కు తరలించే పనులు చేపట్టారు. అయినప్పటికీ నిత్యం పెద్దఎత్తున చెత్త వెలువడుతుండటంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు పరిసరాలు దుర్గంధ భరితంగా మారాయి. ఇటీవల ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను ఆదేశించారు. దీంతో శనివారం మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది చెల్లాచెదురుగా ఉన్న చెత్తను ఒక్కచోటుకు చేర్చారు. ఆదివారం నుంచి ఇక్కడ చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుంటామని అధికారులు తెలిపారు.

క్రైం కార్నర్

యువతి ఆత్మహత్య

వికారాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రేమించిన వ్యక్తి పెళ్లి చేసుకోడేమోనన్న అనుమానంతో ఓ యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ మండల పరిధిలోని ఓ తండాకు చెందిన యువతి(18) అదే గ్రామానికి చెందిన వ్యక్తి గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే శుక్రవారం గ్రామంలో పెద్దల సమక్షంలో పెళ్లి విషయమై పంచాయితీ పెట్టినట్లు సమాచారం ఈ విషయం తెలిసిన యువతి తనను ప్రేమించిన వ్యక్తి పెళ్లి చేసుకోడేమో అనే అనుమానంతో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇదిలా ఉంటే ప్రేమించి పెళ్లి చేసుకోనని అన్నందుకే తన కూతురు చనిపోయిందని మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

కీసర, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు శనివారం చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కీసర వెంకటసాయి థియేటర్ వద్ద శుక్రవారం రోడ్డు దాటుతున్న శుగురాబాయి గణపత్ ఇంగోలే(65)ను ఓ బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వృద్ధురాలిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కాగా శనివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ తహసీల్దార్‌కు తీవ్రగాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డిప్యూటీ తహసీల్దార్ చాంద్‌పాషా

బొంరాస్‌పేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న డిప్యూటీ తహసీల్దార్ చాంద్‌పాష రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బొంరాస్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న చాంద్‌పాష శనివారం సాయంత్రం విధులు ముగించుకొని బైక్‌పై సొంత గ్రామానికి బయల్దేరాడు. ఈ క్రమంలో కార్యాలయం నుంచి రోడ్డుపైకి వచ్చిన ఆయనను పోలీస్‌స్టేషన్ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ధారూర్ మండలం మైలారం గ్రామానికి చెందిన కారు డ్రైవర్ బండెయ్య అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్రగాయాలతో పడిపోయారు. ప్రమాదంలో చాంద్‌పాష కుడి కాలు విరిగింది. చికిత్స నిమిత్తం కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఇషా ఆస్పత్రికి తరలించారు.

అభ్యర్థుల ఎంపికలో సర్వే కీలకం

(ఐదో పేజీ తరువాయి)

తీసుకుంటామన్నారు. అయితే తుది నిర్ణయం మాత్రం అధిష్ఠానమే తీసుకుంటుందని స్పష్టం చేశారు. కొందరు నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఒక్కోస్థానానికి నలుగురైదుగురు పేర్లు ఇవ్వడంపై సమావేశంలో చర్చ జరిగింది. అయితే పార్టీ నిర్ణయం మేరకు ముగ్గురు పేర్లు మాత్రమే ఇవ్వాలని మంత్రి సూచించడంతో ఈ మేరకు జాబితాలో మార్పులు చేసి మంత్రికి ఇచ్చినట్లు తెలిసింది. జాబితాలో పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత ఇచ్చే విషయంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. సమావేశంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో పాటు మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ లక్ష్మారెడ్డి, చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్‌భరత్ తదితరులు పాల్గొన్నారు.

మండలానికి ఐదుగురు జీవోపీల కేటాయింపు

- తహసీల్దార్ కిషన్‌నాయక్



దుద్యాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దుద్యాల మండల వ్యాప్తంగా ఐదు క్లస్టర్‌లకుగాను ఐదు మంది జూనియర్ పంచాయతీ అధికారులను కేటాయించినట్లు తహసీల్దార్ కిషన్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా పోలెపల్లి, లగచర్ల, హస్నాబాద్, దుద్యాల, చిలుముల్‌మైలారం క్లస్టర్‌లు ఉన్నాయి. అందులో పోలెపల్లి క్లస్టర్‌కు రమేశ్, లగచర్లకు కావలి శ్రీనివాస్, హస్నాబాద్‌కు గోపాల్, దుద్యాలకు బంటు పకీరప్ప, చిలముల్‌మైలారంకు మాటూర్ నర్సిములును నియమించినట్లు తెలిపారు.

ఎలివేటేడ్ కారిడార్ సాధనకు చేపట్టే దీక్షలను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు రవి

ఘట్‌కేసర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను సత్వరమే పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ రేపటి(సోమవారం) నుంచి చేపట్టనున్న దీక్షలను విజయవంతం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకుడు రవి పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2018లో శంకుస్థాపన చేసి 8ఏళ్ల గడుస్తున్నాయని ఆరోపించారు. 6.2 కిలో మీటర్ల మేర నిర్మించనున్న ఈ కారిడార్‌ను 19నెలల్లో పూర్తిచేస్తామని చెప్పినట్లు వివరించారు. భూసేకరణకు ఇప్పటివరకు కేవలం 50శాతం అయిన కేటాయించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 143 పిల్లర్లకు గానూ కేవలం 38 పిల్లర్లనే పూర్తి చేశారన్నారు. కారిడార్ పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6నుండి ఉప్పల్ రింగ్‌రోడ్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నదని వివరించారు. ప్రజలందరు సహకరించి దీక్షల్లో భాగస్వాములై కారిడార్ పనులను సాదించుకుందామన్నారు. కార్యక్రమంలో యాదయ్య, సబిత, నాగమణి. చంద్రమోహన్, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



బతుకమ్మ సంబురాల్లో మహిళలు

కొడంగల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోకఫస్లాబాద్ గ్రామంలో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి ఆటాపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.